Licensed to post without pre-payment
Regd No. VJ/057/2009-11    RNI No: 32106/76



క్రిస్మసు, నూతన సం॥ సందర్భముగా నూతన వస్త్రాలతో
లిటిల్ ఏంజిల్ హోమ్‌లోని బాలలు



క్రిస్మసు, నూతన సం॥ సందర్భముగా దైవసేవకురాండ్రు
కొందరికి నూతన వస్త్రాలు బహుకరణ

విడి ప్రతి రూ.10/-

జనవరి 2010

# స్పందన

ఆధ్యాత్మిక మాసపత్రిక





మీరు దుఃఖించకుడి
యెహోవాయందు ఆనందించుట వలన
మీరు బలమొందెదరు. నెహెమ్యా 8:10

## స్పందన - క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు



ఆచార్య ఆరార్కే, డా॥ దేవ



పంపిణీ చేయబోయే వస్త్రాలు కోసం ప్రార్థన





లిటిల్ ఏంజల్స్ హోమ్ బాలికల యాక్షన్ సాంగ్స్

శ్రీమతి ఆరార్కే గారు ప్రభువునందు నిద్రించిన కారణాన డిసెంబరు 24 తేదీ జరిగే కార్యక్రమాలన్నీ జనవరి 3 తేదీన జరుపుకున్నాము. ఈ సం॥రం కేవలం మన లిటిల్ ఏంజల్ హోం లోని బాలలకు నూతన వస్త్రాలు ఇవ్వటం మాత్రమే గాక మాత్రమే గాక కొంత మంది పేద పాస్టర్లు, పాస్టరమ్మలను కొత్త బట్టలతో గౌరవించటానికి ప్రభువు కృపచూపారు.

ఈ ప్రత్యేక కార్యక్రమానికి ప్రియులు రెవ. ఏయస్ మూర్తి గారు అధ్యక్షత వహించారు. పాస్టర్ టి. ఎ బాబురావు గారు ప్రారంభ ప్రార్ధన చేయగా డా॥ దేవ గారు అతిధులను ఆహ్వానించారు. పాస్టర్ పి. నరసింహారావు గారి ప్రార్ధనతో దైవజనులు ఆచార్య ఆరార్కే గారు దైవసందేశాన్నందించారు. శ్రీమతి గిరిజా పృధ్వీరాజ్ గారు, బ్రదర్ కె పరమానందం గారు, శ్రీ యస్వీ శేషగిరిరావు గారు, శ్రీ సుబ్బారావు గారు శుభాకాంక్షలు తెలియజేశారు. పాస్టర్ యేసు పాదాలు గారు, పాస్టర్ జకరయ్య గారు, కుమారి శిరీష, హోంలోని పిల్లలు(ఏక్షన్ సాంగ్స్) పాడి ప్రభువును మహిమ పరిచారు. చక్కని ప్రేమవిందు సమయంతో దేవుడు దీవించాడు.

ఆచార్య ఆరార్కే గారు, డా॥ దేవ గారు
పిల్లలందరికీ, పాస్టర్లకు, పాస్టరమ్మలకు నూతన వస్త్రాలు బహుకరించారు.

స్పందన బృందం వారు ఆ రాత్రికి వీధులవెంట వెళ్లి దుప్పట్లు, భోజనపు ప్యాకెట్లు పంచటానికి ప్రభువు కృప చూపారు. ప్రభువు చిత్తమయితే, రోడ్డు ప్రక్కన కనీసం కప్పుకోటానికి దుప్పటి లేక ఆకలితో పడుకున్న వారికి ప్రతి నెలా ఇలాంటి సేవ జరిగించాలని, రానున్న రోజుల్లో ప్రతి రోజు ఈ సేవ జరిగించాలని ఆశ ఉంది మా పాఠకులందరూ ప్రార్ధించాలని మనవి చేస్తున్నాము.



శ్రీమతి వరలక్ష్మి మూర్తి గారి ఆదరణ సభలో ఆరార్కే గారి సందేశం - సెంటర్ స్ప్రెడ్‌లో

## దిక్కులేని వారికి చలికి దుప్పట్లు, భోజనపు ప్యాకెట్లు పంచే సేవలో స్పందన బృందం



డా॥ దేవ గారితో స్పందన బృందం

రగ్గును కప్పుతున్న డా॥ దేవ

ఆచార్య ఆరార్కే గారి ప్రార్థన

రగ్గును ఇస్తున్న బ్రదర్ ఎఫ్రాయిమ్

ప్లాస్టిక్ షీట్ కప్పుకొని పడుకున్న వ్యక్తికి దుప్పట్టి కప్పుతున్న పాస్టర్ సురేష్

సిటీ బస్టాండ్ షెల్టర్‌లో చిన్న పిల్లలకు రగ్గులు కప్పుతున్న బ్లెస్సీ, ఎఫ్రాయిమ్

రోడ్ మీద దిక్కులేని వారికి రగ్గు కప్పుతున్న స్పందన టీమ్



ఆయన. 'అవునండీ, ఎప్పుడో చచ్చిపోయేదానికి మీరు ప్రతి నిమిషం నాడి చూసుకుని ప్రతి నిమిషం చచ్చిపోతున్నారండీ', అంటే ' చిన్న పిల్లాడివైనా గొప్ప సత్యం చెప్పావురా, ఎప్పుడో చచ్చిపోయే భయాన్ని మనసులో పెట్టుకుని ప్రతి నిమిషం చావటం ఎందుకు? అన్నాడు. కనుక నా ప్రియ సోదరీ, సోదరులారా! దేనిని గురించి భాద పడాల్సిన అవసరం లేదు. ఆమె నిత్యత్వంలో ప్రభువుతో ఉండటానికి వెళ్లిపోయింది. ఆమె మమ్మును విడిచి వెళ్లిపోయింది. విడువబడిన వారము కాబట్టి మాకు ఓదార్పు అవసరం, అందుకే మేము దేవుని బిడ్డల మధ్యకు వచ్చాము.

ఈ రోజు ఉదయం సమాధితోటకు వెళ్లాము, చక్కగా బంగారపు అక్షరాలతో ఆ సమాధి బండమీద చెక్కారు – రాయసం వరలక్ష్మి, వైఫ్ ఆఫ్ రెవ. ఆరార్కే మూర్తి, పుట్టిన తేది, ప్రభువునందు నిద్రించిన తేది, 57 సం॥రాల సంతోష దాయక వివాహజీవితాన్ని జీవించి ప్రభువు వద్దకు వెళ్లి పోయింది. దేవునికే మహిమ, అని రాయించాము.

ఈ మాటలు నేను చెబుతూ ఉండగా కన్నీళ్లు ఏడుపు గ్రంథుల నుండి కాదు ఆనందంతో వచ్చే గ్రంథులనుండి కన్నీరు వస్తోంది. ఒక వైపునుండి సంతోషాశ్రువులొస్తాయి, మరో వైపునుండి దు:ఖాశ్రువులు వస్తాయి. "చచ్చిపోయిన నా భార్యకోసం ఏడ్చే నేను, రేపు నేనూ చస్తానుగా!" నేనేం చావ కుంటే ఎప్పుడూ ఉండే మనిషిలా, చనిపోయిన నా భార్యకోసం ఏడుస్తుంటే దేవుడంటాడు నీకు బుద్ధుందా లేదా? నీవు కూడా రేపు ఇక్కడికి వస్తావు. అవును ప్రభువా, థాంక్యూ! నేనూ చచ్చిపోతాను అనే మాట నాకు భయం కలిగించదు గాని అది నాకు శుభప్రద నిరీక్షణ.

ప్రయిజ్ ద లార్డ్! ఈ సమయంలో మీరు ఇక్కడికి వచ్చి మమ్మును ఆదరించారు మీ అందరికీ వందనాలు. ప్రత్యేకించి నా బిడ్డలు ఇక్కడున్నారు – నా కుమారుడు, కోడలు, కుమార్తెలు, అల్లుళ్లు మనమందరమూ మనలో ఒకరు తక్కువ అనుకో కూడదు. మనలోని ఆ శూన్యాన్ని యేసు ప్రభువే నింపుతాడు! ఆమె ఉన్నదనే అనుకుందాము. ఇక్కడున్నా, అక్కడున్నా ఉన్నట్టే కదా! ఉదాహరణకు మన స్నేహితుడు చాలా దూరప్రాంతం వెడుతున్నాడు కాబట్టి కొంచెం దు:ఖం కలుగుతుంది కదా!

ఆ రోజు నాకు దు:ఖం ఆగలేదు, నా ప్రక్కనే ఉన్నాయన ఒకరు అన్నారు, 'అయ్యా – అనేకమందిని ఆదరించి, ఓదార్చిన మీరే ఇలా బాధపడితే ఎలా?' నేనన్నాను – 'నాది నీకు ఏడుపులాగా కనిపిస్తోందా?' అతను నా కళ్లలోకి చూచి – 'అవును ఏడుపు కాదు, ఏడుపు అయితే గుండెలు పగిలేలా, తన్నుకుని ఏడుస్తారు.'

నేను నారాయణపేటలో ఉండగా ఒక సమాధి చేస్తున్నాను. చనిపోయిన ఆ సోదరుని భార్య రోధిస్తోంది, సమాధిపెట్టె అక్కడ పెట్టకముందే లోనికి దూకి 'అయ్యా నన్ను కూడా సమాధిచేయండి', అంటూ గుండెలు పగిలేలా ఏడుస్తుంది. నేనన్నాను – 'నీకెమైనా బుద్ధుందా? లేదా? సండే స్కూలునుండి నేర్చుకుంటున్నావు. నీ భర్త ఇక్కడి కంటే మంచి స్థలానికి వెళ్లాడు. అక్కడ హాయిగా ఉన్నాడు. ఆయనక్కడ సుఖంగా ఉంటే నీకిష్టం లేదా?' ఆమె కన్నీళ్లు తుడుచుకుని, 'అవునయ్యా, దేవునికి స్తోత్రం, అన్నది.' నేర్చుకుందాం, ఈ విషయాలను అతి సీరియస్‌గా తీసు కోవాల్సిన అవసరం లేదు. తిరిగి జన్మించిన నేను ప్రభువుతో సదాకాలం ఉండటానికి ఈ లోకాన్ని విడిచి వెడుతున్నానంటే అది ఎంతో సంతోషం కలిగించే విషయం! ప్రభువును నమ్ముకున్న మనం డ్యుయల్ సిటిజన్‌షిప్ (జోడు పౌర స్థితులు) గలవారము. మనం ఇక్కడ జీవిస్తాము, అక్కడా జీవిస్తాము. మీలో ఎవరికైనా చావంటే భయ ముందా? నేను మిమ్మును ప్రోత్సహించాలని కోరు తున్నాను. ప్రభువా, నాకు సంతోషకరమైన మరణం, శాంతితో కూడిన మరణం దయచేయమని మీచేత ప్రార్ధన చేయించాలని కోరుతున్నాను.

చిన్నతనంలో మా నాన్న గారు చనిపోయినపుడు నాటి విధానం నాకు భయాన్ని మనసులో మిగిల్చింది. కాని ఇప్పుడు నా భార్య ఆ సమాధిపెట్టెలో ప్రశాంతంగా, హాయిగా పడుకుని ఉండటం సంతోషం కలిగించే విషయం.

**ప్రార్ధన.**

*ప్రేమామయా, దేవా నీకు స్తుతులు. ఈ రోజున నాకు మంచి సహవాసమిచ్చావు. అనేక మంది నన్ను సేవలో ప్రోత్సహించిన వారున్నారు. అనేక సం॥రాలు నాచేత రేడియోలో, టివిలో మాట్లాడించావు. నీవు నన్ను సేవలో ప్రోత్సహించిన విధానం చాలా ఆశ్చర్యము. ఓ నిష్టగల బ్రాహ్మణ కుటుంబంలోనుండి నీ కుటుంబంలోనికి వచ్చి నీ మహిమార్ధమై జీవించి, వివాహితుణ్నై సంతానాన్ని కని వృద్ధాప్యంలో భార్యా వియోగం అనుకుంటున్నాను. అది కాదు, అది ఆమెకు మంచిది, ఆమె గనుక ఉంటే శరీరంతో ఇంకా ఎక్కువైన భాధలు పడాల్సివచ్చేది. ఇప్పుడు ఆమెకొరకు మహిమ శరీరం సిద్ధంగా ఉంది. దానిని బట్టి నాకే కాదు ఇక్కడ ఉన్నవారందరూ నీకోసం జీవిస్తారు, నీ కోసం చనిపోతారు. సమస్తమైన మహిమ మీకే ఆరోపిస్తూ యేసు ప్రభువు దివ్య నామమున ప్రార్ధిస్తున్నాము. ఆమెన్.*

ఆత్మీయ తల్లికి
ఆనంద బాష్పాంజలి

# శ్రీమతి వరలక్ష్మి మూర్తి గారి జ్ఞాపకార్థ సభలో
# ఆరార్కే గారి సందేశం





ఆరార్కే గారి 82వ బర్త్‌డే సందర్భముగా




ఆరార్కే గారి 82వ బర్త్‌డే సందర్భముగా దండలు మార్చుకుంటూ..



ఆరార్కే గారి షష్టిపూర్తి రోజున
కుమారుడు పృథ్వీ, జోత్స్న, ప్రసన్న, మనుమరాలు కావ్యతో



తల్లి భౌతికకాయం వద్ద
కుమారుడు పృధ్వీరాజ్ గారు, కోడలు గిరీజ గారు

(జనవరి రెండో తేదీ శ్రీమతి రాయసం వరలక్ష్మి మూర్తి అమ్మ గారి ఆదరణ సభ రోజున దైవజనులు ఆచార్య ఆరార్కే గారి సందేశం)

రెండు భావాలు నా మనసులో దోబూచులాడు తున్నాయి–డుయల్ ఎమోషన్స్. అందుచేత మాట పెగిలి రావటం లేదు. ఈ రెండు ఎమోషన్స్ ఒకదానితో ఒకటి పోటీ పడుతాయి.

నాకు పెళ్లయినపుడు 25 సం॥రాలు, వరలక్ష్మి వయసు 15 సం॥రాలు. మా యిద్దరి మధ్య 10 సం॥రాల తేడా. వరలక్ష్మి నాతో 57 సం॥రాలు కలిసి జీవించింది. 57 సం॥రాల వైవాహిక జీవితం, నిండు జీవితం. నేననుకుంటాను, ఆమె అందరిలాంటి మనిషి కాదు. ఆమె ప్రత్యేకత ఏమంటే– 'నాకు పెళ్లయింది కాబట్టి నా భర్త నాకు ముఖ్యం. ఆయన ఎక్కడ ఉంటే అక్కడ ఉంటా, ఆయన ఏమి చెబితే అది చేస్తా'. మా పెళ్లయినపుడు ఆమె దర్డ్‌ఫాం చదువు తోంది, నేను ఆమెకు టీచర్‌గా ట్యూషన్ చెప్పి పియుసి పాస్ చేయించాను. బి. ఎ. కు కూడా సిద్ధ పరిచాను గాని ఈ లోగా పిల్లలు పుట్టారు ఇక వీలు కాలేదు. ఆమె నాకు నలుగురు మంచి పిల్లలను ఇచ్చింది. మరి నేనామెకు ఏమిచ్చాను? ఆమె తనను తాను నాకిచ్చేసుకుంది, నేనూ ఆమెకు నన్ను నేను ఇచ్చేసుకున్నాను. ఆమెకు చెప్పకుండా నేనేమి చేయలేదు, నాకు చెప్పకుండా ఆమె ఏమి చేయలేదు. మేమిద్దరము కూడా క్రీస్తునందు అలా జీవించాము.

పిల్లలను కూడా చాలా గారాబంగా పెంచాము. సరైనది ఏదైనా వారు అడిగితే, సరైన తీర్మానం ఏదైనా వారు చేసుకుంటే ఓకె అన్నాము గాని మా అభిప్రాయాలు వారి మీద బలవంతంగా రుద్దలేదు. మా కుటుంబం దేవుడు అనుగ్రహించిన ఓ చిన్న సంఘంలా ఉంది. ఎవరికి దేవుడు అప్పగించిన పని వారు చేయటానికి వారిని ప్రోత్సహించాము.

ఈ రోజున ఒకసారి వెనక్కు తిరిగి చూచుకుంటే నా వైవాహిక జీవితం– ఇట్ ఈస్ వెరీ శాటిస్‌ఫైయింగ్ టు మి, నాకు చాలా తృప్తి ఉంది. పిల్లలందరూ కూడా జీవితంలో సెటిల్ అయిపోయారు. ఇక నా జీవితంలో ఒక శూన్యం ఏర్పడింది. ఆ శూన్యాన్ని చూచుకుంటే, నాకు ఆమెను కాఫిన్‌లో పడుకోబెట్టినపుడు చూస్తే ఆమె ఇక లేదు అనే భావన వచ్చింది. లేదు అంటే 'ఇక్కడ లేదు' అని, 'ఇక్కడ లేదు అంటే అక్కడ ఉంటుంది' అని అర్ధం! కొంతమంది ఆఫీసుముందు – ఇన్, అవుట్ అనే మాటలుంటాయి. ఆఫీసరు బయటికి వెడితే అవుట్, లోపల ఉంటే ఇన్ అని వుంటుంది. అలాగే ఈమెకూడా ఇప్పుడు 'ఇక్కడ లేదు అంటే అక్కడ ఉంది'. అక్కడుంది అంటే అర్ధమేమిటి? తనను రక్షించిన ప్రభువు దగ్గర ఉంది. ప్రభువు ఆమె ఇహలోక చరిత్రను ముగించాడు. ఇక టైంతో నిమిత్తం లేదు, నిత్యత్వంలో



ఆరార్కే గారి షష్టిపూర్తి సందర్భముగా
కుమార్తెలు ప్రసన్న, జ్యోత్స్నలతో



ఆరార్కే గారి 82వ బర్త్‌డే కేక్ కట్ చేయిస్తున్న
కుమార్తె ప్రసన్న



తల్లి భౌతిక కాయం వద్ద కుమర్తెలు విజయ, జ్యోత్స్న, ప్రసన్న



శ్రీమతి వరలక్ష్మీ గారి
భౌతిక కాయం వద్ద
రెవ. ఎ.యస్.మూర్తి గారు

ఆమె ఉన్నది.

ఆమె జీవితం ముగించబడిన పుస్తకం ఆమె చేతికి దేవుడు బహుమతిగా ఇచ్చాడు. 'ఎ ఫుల్ బ్లెసెడ్ 57 ఇయర్స్ ఆఫ్ మేరీడ్ లైఫ్' (సంతృప్తికరమైన 57 సం॥రాల వివాహ జీవితం). ఇక నేను ఇక్కడ ఉన్నానంటే ఆ శూన్యాన్ని దేవుడు నింపు తానన్నాడు. ఆ జ్ఞాపకాలు ఊరిక జ్ఞాపకం చేసుకుని నిరాశతో 'మౌర్నింగ్' (విలపించటం) కాదు, అది 'మోర్నింగ్' (ఉదయం) కోసం చూస్తున్నాను. **'నిత్యవాసరంబు తెల్ల వారగ, అత్యదినమందు దేవుడు బూర ఊదుచుండగా, నేను ఆమె కలిసి ప్రభువా 'వు ఆర్ ప్రజెంట్' (మేము హాజరు)'** అని చెబుతాము. అది గొప్ప ఆదరణ!

నేను మీకు ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే. పెళ్లయి నోళ్లూ జాగ్రత్త! మేము మీకు చెప్పగలిగిన సందేశం ఒకటుంది. అందేంటంటే ఇంట్లో తండ్రి నిరంకుశుడు కాదు, అన్నీ తల్లిమీద పడేసి తను కూచోటం కాదు, ప్రతి పనిలో భాగస్వామ్యముంది. దేవుడనుగ్రహించిన పిల్లలను దేవుని యందు పెంచాలి, వారు స్వతంత్రంగా తమకు తాముగా జీవించగలిగే స్థితికి రావాలి. దేవుని వాక్యంలోని మాట ఒకటి నా మనస్సుకు హత్తుకపోయింది. యేసు ప్రభువు పౌలు ద్వారా చెప్పించాడు, ఏమని చెప్పించాడంటే, ఇక్కడ మనం బ్రతుకుతున్నామంటే ఆయనను నమ్ముకున్న క్షణం నుంచి కూడా ఆయన కోసమే బ్రతుకుతున్నాము. మనం బతుకు తున్నామంటే నాకోసం, నా కుటుంబం కోసం, సంపాదన కోసం, డబ్బు కోసం, అంతస్తు కోసం, ఉద్యోగం కోసం అది కాదు మనము క్రీస్తు కోసం బతుకుతాము. ఆయన కోసం అంటే అర్థమేమిటంటే ఆయనకు ప్రతినిధులముగా, ఆయనే నా స్థానంలో ఏంచేసేవాడో అదే నేను చేస్తా! ఆయన నీ ద్వారా పని చేస్తాడు. మనము చనిపోయామంటే ఆయన దగ్గరకు వెళ్లిపోతాము. అది మనకు రెస్టు,



ఇక్కడ మనకు రెస్టు లేదు, ఇక్కడ రిలాక్సేషన్ అంతే! ప్రభువు చెప్పారు – 'ప్రయాసపడి భారము మోసుకొనుచున్న సమస్త జను లారా నాయెద్దకు రండి' 'నా యెద్దకు రండి' అంటే 'నా లోకి' రండి అని అనిపిస్తోంది. ప్రభువు 'నాలోనికి రండి, వచ్చి రిలాక్స్ కండి' అన్నాడు. నేను మీలోకి వచ్చి మీ చేత పనిచేయిస్తాను. అలసిపోయినపుడు ఆయనలోకి వెళ్లి మనం రిలాక్స్ అవు తాము, మన పని అయిపోయిన తరువాత ప్రభువంటాడు, కమాన్ మీ కోసం ఓ భవనం ఉంది, అంటాడు. నాకంటే ముందు ఆమె వెళ్లిందంటే ప్రభువుతో కలిసి ఆమె ఆ భవనం లోనికి కావలసిన ఫర్నిచర్ అంతా ఆమె చూచుకుంటుంది. నేను వెళ్లినపుడు నా ప్రభువే కాదు, ఆమె కూడా నాకు స్వాగతం పలుకుతుంది. 'ఏవండీ వచ్చారా! మీ కోసం ఎదురు చూస్తున్నాము, చూడండి ఎంత మంచి ఫర్నీచరో' , భవనాలున్నాయి, కాని ఫర్నీచర్ సిద్ధం చేస్తున్నాడు ప్రభువు. ఆ ఫర్నీచర్ మనం ఇక్కడ చేసే పనులమీద ఆధారపడి ఉంటుంది. నాకు ఆ సంగతి తెలుసుకాబట్టి చాలా ఫర్నీచర్ నేను ఇచ్చాను. వాటితో ఆ భవనం సిద్ధమవుతోంది, ఈ నమ్మకం నాకుంది.

ఆమె చనిపోయిన తరువాత ఆమెను చూస్తే అని పించింది, హాయిగా నిద్రపోతోంది. ఎంత హాయి! ఆ నిద్ర పోతున్నపుడు నేను వెళ్ళి గిల్లినా, గిచ్చినా ఆమె లేవదు. ఎందుకంటే ఆమె వెళ్లిపోతూ ఆమె లగేజి (శరీరాన్ని) ఇక్కడ వదలి వెళ్లిపోయింది. దానిని ఓ మంచి పెట్టెలో పెట్టి దాచి పెట్టాము. ఎందుకు అంటే మనకు సశరీర పునరుత్థానం ఉన్నది. ఈ శరీరం భూమిలో పెట్టినపుడు శరీరం పోయింది, పర్సన్ పోయింది గాని పర్సనాలిటీ పోలా! ఆ పర్సనాలిటికి మహిమ వచ్చేస్తుంది. మహిమ శరీరం ధరించుకుంటారు. ఇక్కడ ఆమె చనిపోయే టప్పటికి ఆమెకు 73 సం॥రాలు ఆక్కడికి పోతే ఆమెకు వయస్సేంటి ఇక! ఈ లోకంలో ఉన్నపుడు పుట్టిన తేది, చనిపోయిన తేది. అధికాదిక బలం వుంటే కొన్ని సంవత్సరాలు జీవిస్తాము. అక్కడ ఎవరి మీద ఆధారపడాల్సిన అవసరం లేదు. అంత్య దినమందు ఎవరు బూర ఊదుతారు? యేసు ప్రభువు వచ్చేటప్పుడు కడబూర ఊదేది ఎవరు? అంటే యేసు ప్రభువుకు చేత కాదా? ఆయన మాట్లాడు తున్నాడంటే ఆయన మాటే గొప్ప ధ్వనితో వచ్చే బూర లాంటిది.

యోహాను భక్తుడు చెప్పిన బూరవంటి ధ్వని ఆయనే! గంభీరమైన ధ్వని, కేక! ఆ ధ్వని వచ్చేసి 'వరలక్ష్మి గెటప్' అన గానే 'ప్రభువా' అంటూ లేచివస్తుంది. అలాగే నేనూ లేస్తాను. ఈ లోకంలో తయారు చేసిన వస్తువుల మీద రాసినట్టు, మనిషి పుట్టినపుడు వాడి వీపు మీద ఎక్సపైరీ డేట్ ప్రభువు రాయలేదు. అలా రాసి వుంటే చాలా కష్టాలొచ్చేవి!

నేను నరసారావు పేటలో చదువుకునే రోజుల్లో మా సంస్కృతం మాష్టారు చాలా తరచుగా– తన నాడి పని చేస్తుందా? లేదా? అని చూసుకుంటుండేవాడు. ఆయన భయం ఏంటంటే చనిపోతానేమో! స్టూడెంట్స్‌లో నేనే కొంచెం గడుసోణ్ని, నేనన్నాను – "మాష్టారు! మాష్టారు! మీరు ప్రతి నిమిషం చచ్చిపోతానేమోనని నాడి పరీక్షించుకుంటున్నారు, కాని మీరు ప్రతి నిమిషం చచ్చిపోతున్నారండీ" అన్నాను. 'అదేంటిరా', అన్నాడు



సత్తెనపల్లి మహాసభలో సాక్ష్యమిస్తూ...



మహాసభలలో వేదిక పై శ్రీమతి వరలక్ష్మి,
ఆచార్య ఆరార్కే డా॥ దేవ



గోవిందపురంలోని ఆరార్కే గారి స్వగృహములో



గోవిందపురంలోని ఆరార్కే గారి స్వగృహములో